చిగురుమామిడి : గాగిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

సైదాపూర్: గొడిశాల బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఇంద్రనీల్ బాబు

చిగురుమామిడి : బొమ్మనపల్లిలో మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి
- గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

సైదాపూర్, నవంబర్ 2: హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.మండలంలోని లస్మన్నపల్లి,శివరాంపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎం పీపీ మాట్లాడుతూ, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధిబాటలో నడిచిందన్నారు. కారు గుర్తుకు ఓటువేసి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్ విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచులు చంద శ్రీనివాస్, కాయిత రాములు, ఏనుగుల ఐలయ్య, నాయకులు పోలు ప్రవీణ్‌కుమార్, ఠాగూర్ అమృత్‌సింగ్, సయ్యద్ సర్దార్, మ్యాకల మల్లారెడ్డి, దొనపాటి రాంరెడ్డి, ములుగు సంపత్, రేగుల సురేశ్, మాతంగి వెంకటయ్య, కొట్టె వెంకటరెడ్డి, పెసరు అశోక్, నాంపల్లి భూపతి, తిప్పబత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్ : శివరాంపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి , బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు

• నేడు బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం

సైదాపూర్, నవంబర్2: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయికల్, రాయికల్‌తండా, ఘనపూర్‌తండా, నల్లానితండా, ఘనపూర్, వెంకటేశ్వర్లపల్లి, ఆకునూర్, గొల్లగూడెం, పెర్కపల్లి, శివరాంపల్లి, స ర్వాయిపేట గ్రామాల్లో ప్రచారం ఉంటుందని, దీనికి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

• బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

చిగురుమామిడి, నవంబర్ 2: హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలని పార్టీ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య పిలుపునిచ్చారు. మండలంలోని నవాబ్‌పేట్, గాగిరెడ్డి పల్లె, ఇందుర్తి, ఒగులాపూర్, గునుకులపల్లె, లంబాడిపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో గురువారం పార్టీ ఇన్‌చార్జిలతో కలిసి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామస్తులు వివరించాలన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీల కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమష్టిగా అంకితభావంతో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జిలు, నాయకులు బేతి రాజిరెడ్డి, అందె సుజాత, మంకు శ్రీనివాస్‌రెడ్డి, సాంబారి కొమురయ్య, కల్వల రాజేశ్వర్ రెడ్డి, సర్పంచులు సుద్దాల ప్రవీణ్, సన్నీల్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, గ్రామాధ్యక్షులు పిల్లి వేణు, కల్వల సంపత్ రెడ్డి, ఎస్‌కే సిరాజ్, ఎంద్ర నారాయణ, సన్నీల్ల మల్లేశం, ఎల్లయ్య, శ్యామకూర సంపత్ రెడ్డి, నాయకులు కరివేద మహేందర్ రెడ్డి, తోట సతీశ్, చెల్పూరి విష్ణుమా చారి, చింతపూల అంజయ్య, సుదగాని శ్రీనివాస్, కుట్ల చంద్రయ్య, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

• బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

సైదాపూర్, నవంబర్ 2: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పార్టీ యూత్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని గొడిశాల, గుజ్జులపల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశాలకు హాజరయ్యారు. ఆయా గ్రా మాలకు చెందిన పలువురు సీనియర్ నాయకులను కలిసి మాట్లాడారు. అనంతరం బూత్ కమిటీ సమావేశాల్లో ఇంద్రనీల్‌బాబు మాట్లాడుతూ, పోరా డి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి చెం దిం దన్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఎక్కడాలేని విధంగా రైతుబంధు, రైతుబీమా పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గత రెండు సార్లు హుస్నాబాద్ ఎమ్మె ల్యే సతీశ్‌కుమార్ గెలుపులో కార్యకర్తలదే కీలక పాత్ర అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి నిధులు కేటాయించారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మరోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తుందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపు కోసం పాటుపడాలన్నారు. ప్రభు త్వం, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను కోరా రు. కార్య క్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు చంద శ్రీనివాస్, కాయిత రాములు, గాజర్ల సదానందం, గుండేటి సునీతారాణీజయకృష్ణ, ఉప సర్పంచ్ పోతిరెడ్డి హరీశ్‌రావు, మాజీ సర్పంచ్ కంది రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

• కేసీఆర్ సర్కారును ఆశీర్వదించాలి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 2 : సీఎం కేసీఆర్ సర్కారును ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని నాలుగో వార్డులో గురువారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ సర్కారును మూడోసారి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బండి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

• గిరిజన తండాల్లో నాయకుల ప్రచారం

అక్కన్నపేట, నవంబర్ 2 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జడ్పీటీసీ మాలోత్ రామచంద్రంనాయక్, బీఆర్ఎస్ యువ నాయకులు గుగులోత్ తిరుపతినాయక్, రాజునాయక్ కోరారు. గురువారం చౌడుతండా, బోదర్‌వాగుతండా, మంజ్యతండాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల నాటి గిరిజనుల కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. ఎమ్మెల్యే సతీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్యా కృష్ణనాయక్, జవహర్ లాల్‌నాయక్, మోహన్‌నాయక్, శ్రీను నాయక్, రాజు నాయక్, నర్సింహనాయక్, సుమన్, వీరభద్రనాయక్, రవి, నవీన్, జంగునాయక్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లోని 4వ వార్డులో మ్యానిఫెస్టోను అందజేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

చౌడుతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ గిరిజన నాయకులు

ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చర్యలు

చిగురుమామిడి, నవంబర్ 2: ఎన్నికల నియమ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గ్రామస్తులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలన్నారు. ఎలక్షన్ సమయంలో కేసులు అయితే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ఎస్సై రాజేశ్, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సైదాపూర్: లస్మన్నపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో

సైదాపూర్, నవంబర్2: మండలంలోని లస్మన్నపల్లి, సోమారం గ్రామాల్లో వెన్నంపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం వెన్నంపల్లి సింగిల్‌విండో సీఈవో చెల్మల్ల మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి

హుస్నాబాద్ ఐవోసీ భవనంలో అధికారులతో మాట్లాడుతున్న ఏసీపీ సతీశ్

హుస్నాబాద్, నవంబర్ 2 : హుస్నాబాద్‌లోని ఐవోసీ భవనంలో గల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శుక్రవారం నుంచి నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలవుతున్నందున అందుకు తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఏసీపీ వాసాల సతీశ్ తెలిపారు. గురువారం ఐవోసీ భవనాన్ని సందర్శించి ఎన్నికల అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు జరుగుతుందని, నామినేషన్ల దాఖలు సమయంలో ఎన్నికల నియమావళిని అభ్యర్థులు పాటించాలన్నారు. ఐవోసీ భవనానికి 100మీటర్ల దూరం వరకు 144సెక్షన్ విధించినట్లు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థితోపాటు మరో నలుగురు మొత్తం ఐదుగురిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు, కార్యకర్తలు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐ ఎర్రల కిరణ్, ఎస్సై తోట మహేశ్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల వితరణ

అక్కన్నపేట, నవంబర్ 2 : మండలంలోని అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న సుమారు 140 మంది విద్యార్థులకు గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లేట్లను వితరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బదావత్ చంద్రశేఖర్, రిటైర్డ్ హెచ్ఎం వెల్పుల రత్నం, ఉపాధ్యాయులు రవీందర్, రవీందర్ రెడ్డి, చింతకింది శ్రీనివాస్, సతీష్, తిరుపతిరెడ్డి, శ్రీలత పాల్గొన్నారు.